డాక్టర్ కే లక్ష్మణ్ నేడు తేది 2 10 2018 న హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలు

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రధాన మంత్రి గారి పైన బిజెపి పైన విమర్శలు చేయడం సరైంది కాదు పచ్చ కామెర్లతో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులకు లోకమంతా వారికి పచ్చగానే కనిపిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరుగా టిఆర్ఎస్ను విమర్శించలేక ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటాలు చేయాల్సింది పోయి లోపాయికారిగా వారితో కలిసిపోయిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలు ఒకర్నొకరు ఏదో రకంగా సమర్థించుకుంటూనే వస్తున్నారు తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ రెండు కూడా బీజేపీని నరేంద్ర మోడీ గారిని విమర్శించి ఎంఐఎంకు దగ్గర కావాలన్న కుటిల యత్నమే తప్ప ఇంకొకటి కాదు మజ్లిస్ పార్టీ మెప్పుకోసం మోడిని బీజేపీని పోటీపడి విమర్శిస్తున్నారు నరేంద్ర మోడీ గారిని కెసిఆర్ గారిని పోల్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం ఎంతవరకు సమంజసం నరేంద్ర మోడీ గారు తనకు పదవి హోదా కాదు ప్రధాన సేవకుడిగా దేశ ప్రజలకు సేవచేసే భాగ్యం గా భావిస్తున్నారు ఈరోజు విఐపి కల్చర్ను పక్కనబెట్టి సామాన్య పౌరుడిగా రోజుకు 18 గంటల పాటు దేశ ప్రజల కోసం సేవ చేస్తున్నారు కానీ టిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర రావు రోజులపాటు ఫామ్ హౌస్ కే పరిమితమై న విషయం అందరికీ తెలిసిందే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారు ఎప్పుడు బయటకు వస్తారో ఎప్పుడు ఎక్కడ ఉంటారు ఏ దేశంలో ఉంటారు ఎవరికి తెలియదు నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అనే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు

2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ కలిసి పోటీ చేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్చిపోయినట్టున్నారు ఆ తర్వాత ఎంఐఎం పార్టీ తో కలిసి పని చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు మర్చిపోవడం జరిగినా రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకుంటే మంచిది మజ్లిస్ పార్టీకి పాముకు పాలు పోసి నట్లుగా పాలుపోసి పెంచింది కాంగ్రెస్ పార్టీ కాదా? కాంగ్రెస్ పార్టీ కూటములు కట్టినా టిఆర్ఎస్ పార్టీ మజ్లిస్ తో కలిసిన ఎన్నికల అనంతరం వీళ్ళందరూ ఒక్కటేనన్న విషయం అందరికి తెలిసిందే కాంగ్రెస్ కూటమికి కి ఓటేసినా టిఆర్ఎస్ పార్టీ కి ఓటేసిన పరోక్షంగా ఎంఐఎం పార్టీకి ఓటు వేసినట్లే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్లే కాంగ్రెస్ కూటమి మరియు టిఆర్ఎస్ మజ్లిస్ ఆ పార్టీ కార్యకర్తల కార్యకర్తల మనోభావాలతో కాకుండా దారుస్సలాం లో కూర్చొని టిఆర్ఎస్ నుంచి ఎవరు పోటీ చేయాలి కాంగ్రెస్ కూటమి నుంచి ఎవరు పోటీ చేయాలి బిజెపి అభ్యర్థులను ఓడించడానికి కుట్రలకు దారుస్సలాం కేంద్రంగా మారింది ఎంఐఎం అధినేత మాటిమాటికి అమిత్ షా ఇక్కడి నుంచి పోటీ చేయాలని మాట్లాడుతున్నారు ఎంఐఎం పార్టీకి లోపాయికారి ఒప్పందం కాంగ్రెసు తో టీఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందం

లేకుంటే 119 స్థానాలలో ఎంఐఎం పార్టీ అభ్యర్థులను పెట్టాలి అక్బరుద్దీన్ ఓవైసీ మేము కూడా కర్ణాటకలో మాదిరిగా ముఖ్యమంత్రి అవుతానని చెబుతున్నారు దమ్ముంటే అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయాలి మాటలతో కాకుండా ఎంఐఎం ఏమిటో బీజేపీ ఏమిటో ఈ అసెంబ్లీ నియోజకవర్గాలలో తేల్చుకుందాం తెరాస అంటే తెలంగాణ రజాకర్ల సమితి గా మారింది ఎన్నికల అనంతరం కాంగ్రెస్ టిఆర్ఎస్ ఎంఐఎం కలుస్తారు అనేది వాస్తవం

తెలంగాణ వద్దు అన్న ఎంఐఎంతో టిఆర్ఎస్ పార్టీ ఎందుకు అంటకాగుతున్నది అంత ప్రేమ ఎందుకో చెప్పాలి తెలంగాణ వద్దు అన్న ఎంఐఎం ఏ విధంగా టిఆర్ఎస్ పార్టీ కి మిత్రపక్షం అవుతుందో ప్రజలు గమనించాలి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ రెండు కూడా ఎంఐఎంకు తొత్తులుగా మారాయి కాంగ్రెస్ పార్టీ అవినీతి కుంభకోణాలు ప్రజలు మర్చిపోలేదు గులాబీ కండువా కప్పుకోవడం తో వారు పునీతులు కారు కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని చెప్పుకుంటున్న నాయకులు ఈ బలహీన పార్టీలతో కూటమిగా ఎందుకు కలిశారో ప్రజలకు చెప్పాలి శ్రీ నరేంద్రమోడీ గారు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న విషయం కాంగ్రెస్ నాయకులు మర్చిపోవడం దురదృష్టకరం మైనారిటీల అభ్యున్నతి కోసం వినూత్నమైన వారి అభివృద్ధే లక్ష్యంగా నిధుల పెంచడమే కాకుండా అనేక కార్యక్రమాలను తీసుకున్నారు మౌలానా ఆజాద్ ఫెలోషిప్ పడో పరదేశ్ విదేశాలలో ఉన్నత చదువులు చదవడానికి సహాయం చేస్తుంది ఫ్రీ కోచింగ్ నయా ఉడాన్ నయా రష్మి ముస్లిం మహిళల సాధికారత కోసం నయా మజిల్ ఇవే కాకుండా ముస్లిం మహిళల రక్షణ కోసం అభాగ్యుల కోసం త్రిపుల్ తలాక్ ను నిషేధిస్తూ చట్టం తీసుకు వచ్చిన ఘనత శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వానిదే ముస్లిం మహిళలకు పూర్తి రక్షణ భద్రత కల్పించిన ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ లాగా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడకుండా దేశాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నది ముస్లిం మహిళలు నేడు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పైన ఏమైనా అవగాహన ఉండి మాట్లాడుతున్నారా లేక అవగాహన రహితంగా మాట్లాడుతున్నారా తెలుసుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి ఉంది ముస్లిం సమాజం ముస్లిం మహిళలు నేడు కాంగ్రెస్ పార్టీకి టీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి టీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా మార్పు కోరుకుంటున్నారు ఆ మార్పు బిజెపి ద్వారానే సాధ్యమని భావిస్తున్నారు మార్పు కోసం బిజెపి ఈసారి బిజెపి అనే నినాదంతో ముందుకు వెళ్తున్నాం ప్రజలు ఆదరిస్తారన్న నమ్మకం విశ్వాసం మాకుంది తెలంగాణ ప్రజల భవిష్యత్తు వారి మనోభావాలకు అనుగుణంగా ప్రజా మేనిఫెస్టోను రూపొందిస్తున్నాం తెలంగాణ భవిష్యత్తు బిజెపి ద్వారానే సాధ్యం

ఈనెల 10న కరీంనగర్ లో జరిగే బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు పాలమూరు బహిరంగ సభకు ప్రజలు విశేషంగా విచ్చేయడమే కాకుండా బీజేపీపై విశ్వాసాన్ని చూపిస్తున్నారు ఈనెల 27 28న యువ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ యువ సమ్మేళనం (నేషనల్ యూత్ కన్వెన్షన్) నిర్వహిస్తున్నాము దేశవ్యాప్తంగా ఉన్న మండల యువ మోర్చా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆ పై స్థాయి నాయకులు పాల్గొంటున్నారు 28న భారీ ర్యాలీ ని నిర్వహిస్తున్నాం ఈ ర్యాలీ లో బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా పాల్గొంటున్నారు తెలంగాణలో బిజెపి పాగా వేయడం ఖాయమని శ్రీ అమిత్ షా గారు మాకు పూర్తి భరోసా ఇచ్చారు జాతీయ పార్టీ తెలంగాణ బీజేపీకి అండగా ఉంటుందని పూర్తి భరోసా మాకు ఇవ్వడం జరిగింది తెలంగాణలో అధికారంలోకి రావడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు అమిత్ షా గారు యోగి ఆదిత్యానాథ్ గారు స్మృతి ఇరానీ తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు

శ్రీ నరేంద్రమోడీ గారు చేసిన అభివృద్ధి సంక్షేమ నీతివంతమైన సమర్థవంతమైన పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా టిఆర్ఎస్ పార్టీ కుటుంబ అవినీతి పరిపాలనను వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి కుంభకోణాలను అవకాశవాద రాజకీయాలను ఈ ఎన్నికలలో పెద్ద ఎత్తున ప్రచారం చేపడతాం మార్పు కోరుకుంటున్న ప్రజలకు బిజెపి అభివృద్ధి నినాదం మోడి చరిష్మా అధికారంలోకి తీసుకొస్తుందనే నమ్మకం, పూర్తి విశ్వాసం ఉంది

రేపటి నుంచి ఐదో తారీకు వరకు మూడు రోజులపాటు వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాలను పరిశీలించనున్నాం పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుంటున్నాం రేపు సాయంత్రం ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం కానున్నాం ఈ సమావేశానికి బిజెపి జాతీయ సహ్ సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్ జి పాల్గొననున్నారు చార్జిషీట్ కమిటీకి ఛైర్మన్ గా శ్రీ చింతల రామచంద్రారెడ్డి వైస్ ఛైర్మన్ గా మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు కన్వీనర్ గా డాక్టర్ మనోహర్ రెడ్డి పని చేస్తారు రాష్ట్రస్థాయి ఎన్నికల ప్రణాళికతో పాటు నియోజకవర్గ స్థాయి ప్రణాళిక కూడా ఉంటుంది అసెంబ్లీ స్థాయిలో మొదటి విడతగా 50 భారీ సమ్మేళనాలు ఉంటాయి ప్రతి అసెంబ్లీ స్థాయిలో ఒక సమ్మేళనం ఉంటుంది ఈ సమ్మేళనాలకు జాతీయస్థాయి నాయకులు కూడా పాల్గొంటారు అసెంబ్లీలో యువ ఓటర్లతో సమ్మేళనాలు ఉంటాయి ఓబీసీ సదస్సులు నిర్వహిస్తాం ఇప్పటికే నలభై ఒక్క అసెంబ్లీ నియోజకవర్గాల తేదీలు ఖరారైనాయి 31 యువ ఓటర్ల సదస్సులకు తేదీలు ఖరారయ్యాయి

ఈ విలేఖరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి మనోహర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్ కుమార్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ ఎన్ వి సుభాష్ బిజెపి రాష్ట్ర ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీ బిక్కు నాథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు